# స్నేహానికి నివాళి

- వీరపల్లె వీణావాణి



అది యూనివర్శిటీ ఉమెన్స్ హాస్టల్.

ఉదయం తొమ్మిదీ ముప్పావు కావస్తోంది. రిస్ట్‌వాచ్‌లో టైం చూసుకొన్న నేను, గబగబా బాత్‌రూం కెళ్ళి ముఖం కడుక్కొని వచ్చి టాయ్‌లెట్స్, బుక్స్ తీసుకొని కాలేజికి వెళదామని, రూంను లాక్ చేసి గబగబా క్రిందికి వచ్చాను.

"రూపా! నీకు ఫోన్ వచ్చిందే" అంది ఎదురుగా వస్తున్న సునీత

"నాకు ఫోనా?" అంటూ నమ్మలేనట్టుగా చూశాను.

"అవును నీకే తొందరగా వెళ్ళు" అంటూ వెళ్ళిపోయింది సునీత.

నేను యూనివర్శిటీలో చేరి సంవత్సరం పైగా అయ్యింది నా కెప్పుడూ యింతవరకు ఫోన్ అంటూ రాలేదు. అసలు నాకు ఫోన్ చేసేవాళ్ళు ఎవరూ లేరు. ఎవరై ఉంటారబ్బా అని ఆలోచిస్తూ, ఫోన్ ఉండే ఆ హాలు లోపలికి అడుగెట్టాను. నేను అక్కడి కెళ్ళే సరికే ఆ హాలులో మా క్లాస్‌మేట్స్ కలభాషిణి, వరలక్ష్మి కూర్చొని ఏదో



# ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

## రేపెలా ఉంటుందో?

ధనము, ధనాన్ని సంపాదించేటప్పుడు - మర్నాడు ఎలా వుంటుందో, దాని కోసం ఎందుకు శ్రమ పడాలి? అనే ఆలోచన లేకుండా- తాను శాశ్వతంగా ఉంటాననే విశ్వాసంతోనే ఉండాలనీ, ఇతరులకు ఇచ్చేటప్పుడు మాత్రం మరుక్షణంలోనే మృత్యువు రాగలదనే భయంతో వెంటనే ఇవ్వాలనీ పెద్దల సూక్తి ఉన్నది. ఈ నీతి ఎరుగనివారు ఉండరు. కాని, దీనిని ఆచరణలో పెట్టే వారు చాలా అరుదు. దీనిని గురించి ఒక కథ ఉన్నది. అది నిజమా? అబద్ధమా? అనే చర్చతో తల పాడు చేసుకోకుండా దాని వల్ల తెలిసే విషయాన్ని మాత్రం ముఖ్యంగా మనం గ్రహించాలి.

ధర్మరాజు రాజ్యం పరిపాలిస్తున్న రోజులవి! ఒకనాడు ఒక పేద బ్రాహ్మణుడు తన కుమార్తె వివాహం కోసం ధనం యాచించడానికి ఆయన వద్దకు వచ్చాడు. అప్పుడు యుధిష్ఠిరుడు ఏదో తొందరపనిలో ఉన్నట్టున్నాడు. అందువల్ల "రేపు రండి, మీకు కావలసిన ధనాన్ని యివ్వగలను'' అని చెప్పాడు. ఆ బ్రాహ్మణుడు మారు మాట్లాడకుండా వెళ్ళిపోయాడు.

భీమసేనుడికి యీ సంగతి తెలిసింది. 'అన్నగారు ఇలా ఎందుకు చేశారు? ఆ బ్రాహ్మణుని వెంటనే తృప్తిపరచి పంపివేయవచ్చును కదా!'' అని అనుకొని ఆయన పొరపాటు ఆయనకే అర్థమయ్యేటట్టు చెయ్యాలని నిశ్చయించాడు. వెంటనే నగరంలో ఉత్సవం ప్రకటించాడు. రాజమార్గాలు చందన జలసిక్తాలైనవి. నగరమంతటా ధ్వజపతాకలు ఎగురసాగినవి. మంచి దుస్తులతో అందరూ ఆనందంతో తిరుగసాగారు. "ఎందుకీ సందడి?" అని ధర్మరాజు ప్రశ్నించాడు. భీముడు "అన్నగారూ! రేపనేది ఎలా వుంటుందో చెప్పలేము. ఏ ఉపద్రవమయినా సంభవించవచ్చు, మానవ జీవితం క్షణభంగురం అంచేత. మనం ఉన్నప్పుడే ఉత్సవం చేసుకోవాలి. ఆనందం అనుభవించాలి. అందుకే ఈ ఏర్పాట్లు చేశాను'' అని సమాధానమిచ్చాడు.

ధర్మరాజుకు తన తప్పు బోధపడింది. "తనకు బుద్ధి చెప్పడానికే తమ్ముడు మాటలతో కాకుండా చేతలతోనే హెచ్చరిక చేశాడు'' అని అనుకున్నాడు.

---

పడేసా మని రెండడుగులు వేశాను. మళ్ళీ ఆ ముసలాయన నాకు ఎదురుగా వచ్చి నిలబడి వ్రాయబడిన మనియార్డరు ఫారంను, తన చేతిలో అడ్రసు రాయబడిన ఆ కాగితం ముక్కను రెండింటినీ నా చేతికి అందివ్వబోయాడు. నేను పశ్నార్థకంగా అతని వేపు చూశాను.

"ఈ కాగితం ముక్కలో రాయబడిన అడ్రసు తప్పులేకుండా మనియార్డర్ ఫారం మీద రాసుందో లేదో చూడండమ్మా'' అంటూ వాటిని నా కందించాడాయన.

అతడు మనియార్డర్ చేస్తున్నది యాభై రూపాయలు.

ఆ కాగితం ముక్కలో వ్రాయబడిన అడ్రసు చూశాను. అందులో వి. రమణమూర్తి, ఫస్టియర్ బి. కాం., జవహర్ భారతి కాలేజి, కావలి, నెల్లూరు జిల్లా అని ఇంగ్లీషులో రాయబడి ఉంది. తర్వాత ఎం ఓ. ఫారంలో అడ్రసు చూశాను.

అంతే... నిర్ఘాంతపోయాను నా కళ్ళను నేనే నమ్మలేక పోయాను.

అక్కడ... ఫిలప్ చేయబడిన యం. ఓ. ఫారంలో 'టు' అడ్రస్ దగ్గర కలభాషిణి హాస్టల్ అడ్రస్ శుభ్రంగా ఇంగ్లీషులో వ్రాయబడి వుంది. ఇది కలభాషిణి తన స్వహస్తాలతో చేసిన పని. ఆ యాభై రూపాయల కోసం ఇంతకు దిగజారిపోయింది కలభాషిణి! నర్మద గొలుసును అనసూయ ముట్టుకోకపోయినా, అనసూయే ఆ గొలుసును దొంగిలించి ఉంటుందని దొంగతనం చేసే తత్త్వం ఆ అమ్మాయికే ఉందని, దొంగతనాన్ని అసహ్యించుకొంటూ నా రూంలో అరగంట కితం మాట్లాడిన కలభాషిణి... ఇప్పుడు చేసిందేమిటి?

"ఈ ఫారంలో అడ్రసు కొంచెం తప్పుగా వ్రాయబడి వుంది. యింకో ఫారం తీసుకోండి తప్పులేకుండా వ్రాసిస్తాను'' అని చెప్పాను నేను ఆ ముసలాయనతో.

ఆయన మరో యం. ఓ. ఫారంను తీసుకొచ్చాడు.

జరిగిన విషయం ఆయనకు చెబితే... బహుశా చదువుకొనే ప్రతి ఆడపిల్లమీద అతనికి ఏవగింపు కలగవచ్చును... నేను ఆ విషయం చెప్పకుండా మౌనంగా ఆ ఫారంను ఫిలప్‌చేసి యిచ్చాను. ఆయన వెళ్ళి... ఆ ఫారంతోపాటు డబ్బును కౌంటర్‌లో యివ్వడానికి నిలబడ్డాడు.

ఈ దౌర్భాగ్య వ్యవస్థలో. కలభాషిణి లాంటి వాళ్ళే ఎక్కువగా తయారౌతే... పరాకాష్టనందుకొన్న నీచానికి నిజాలు అర్థంచేసినా మనం ఆశ్చర్యపడాల్సిన అవసరముండదు.

### అంకితం

మరో జన్మంటూ ఉంటే, ఆ జన్మలో... ఏ చెలెలకు నేను తోడబుట్టిన వ్యక్తి కావాలనుకుంటున్నానో ఆ "ఒక్కగానొక్క'' చెలెలు మా 'శోభ'కు —

వీరపల్లె వీణావాణి